

ఆంధ్రప్రభ
కూకట్‌పల్లి
కేపీహెచ్‌బీ కాలనీ । హైదర్‌నగర్ । బాలానగర్ । బాలాజీ నగర్ । వివేకానంద నగర్ । ఫతేనగర్ । మూసాపేట్ । అల్లాపూర్, ఆల్విన్‌కాలని

## ఫోర్త్ ఫేస్ వెంచర్ 2లోని 630 ఎల్ఐజీ

# ఫ్లాట్స్ పై పెంచిన 63శాతం ఫైనల్ కాస్ట్‌ను రద్దుచేయాలి

కూకట్‌పల్లి, జూన్ 16 (ప్రభ న్యూస్): కేపీహెచ్‌బీ కాలనీ ఫోర్త్ ఫేస్ వెంచర్ 2లోని 630 ఎల్ఐజీ ఫ్లాట్స్‌పై పెంచిన 63శాతం ఫైనల్ కాస్ట్ ను రద్దుచేసి వెంటనే ఫ్లాట్స్ ను రిజిస్ట్రేషన్ చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు ఈ మేరకు కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌కి ఆదివారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫోర్త్ ఫేస్ వెంచర్ టు లో హౌసింగ్ బోర్డు వారు 630ఎల్ఐసీ ఫ్లాట్స్‌ను నిర్మించారు.. వీటిని లబ్ధిదారులకు అందజేశారు.. అయితే వీటి ఫైనల్ కాస్ట్ 63శాతంగా నిర్ణయించడంతో ఇంతవరకు ఈవీ రిజిస్ట్రేషన్ కాలేదు. అయితే ఈ పెంచిన ధరను తగ్గించి తాత్కాలిక ధరకే రిజిస్ట్రేషన్ చేయాలంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. దీనిపై గత ప్రభుత్వంలోనూ ఇక్కడి లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. సమస్య ఎక్కడ వేసిన గొంగడి లాగే ఉంది ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఇన్‌చార్జి రమేష్ ని లబ్ధిదారులు కలిశారు.. దీంతోపాటు వెంచర్ ప్రారంభంలో ఇక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని హౌసింగ్ బోర్డ్ హామీ ఇచ్చిందని, అది ఇంతవరకు నెరవేరలేదని, దీనిపై కూడా చర్య తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ ప్రతినిధులు పెద్దిరాజు, రవిచావా, శరత్ బాబు, సూరిబాబు, నిరంజన్ రెడ్డి, సుధీర్, మహేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



రమేష్‌కి వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

## మిత్రహిల్స్ పార్క్‌ను కాపాడండి



వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

కూకట్‌పల్లి, జూన్ 16 (ప్రభ న్యూస్) : బొల్లెపల్లి సీతారామరాజు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్‌ని మిత్రహిల్స్ కాలనీ అసోసియేషన్ సుబ్బారావు అధ్యక్షతన కాలనీవాసులు కలిశారు. సందర్భంగా మిత్రహిల్స్ సర్వేనెంబర్ 65లో ఉన్న పార్కు శిథిలావస్థకు చేరుకుంటుందని తెలిపారు. ఈ పార్కు పైన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసులు వాపోయారు. అంతేకాకుండా కాలనీలో వాటర్ సమస్య కూడా విపరీతంగా ఉందని దీనిపైన దృష్టి సారించాలని కోరారు. రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ. త్వరలో పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని తీసుకొని వచ్చి పార్కు ని దగ్గరుండి క్లీన్ చేయించి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చూస్తానని, అంతేకాకుండా వాటర్ సమస్యను కూడా తీర్చే విధంగా పోరాడుదాం అని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో భరత్, మహేందర్, సురేష్, అదితి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ లీకేజీ సమస్యను పరిష్కరించాలి



ప్రవహిస్తున్న డ్రైనేజీ మురుగునీరు

కూకట్‌పల్లి, జూన్ 16 (ప్రభ న్యూస్): వివేకానంద నగర్ డివిజన్ భాగం బీర్‌లో గత కొద్దిరోజులుగా డ్రైనేజీ లీకేజీ మురుగునీరు రోడ్డుపైకి ప్రవహిస్తూ తీవ్ర దుర్గంధం రావడంతో స్థానికులు ఈ వాసన భరించలేక అనారోగ్యం పాలవుతున్నామని వాపోతున్నారు. అంతేకాక ఈ మురుగునీరు స్థానికంగా ఉన్న రేషన్ డీలర్ దుకాణం ముందు నుండి ప్రవహించడంతో పేద ప్రజలు రేషన్ తీసుకునేందుకు క్యూకట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోయితున్నారు.



నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవిని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి భరత్‌నగర్ కాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంకా ఎన్నో మంచి పదవుల రావాలని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం శ్రీ రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు కావాలని కోరారు. సీనియర్ నాయకుడు కొండల్ రెడ్డి, నాగేష్ ముదిరాజు సంతోష్ కుమార్ శ్రీనివాసలు పాల్గొన్నారు..

- ప్రభ న్యూస్, కూకట్‌పల్లి

# గంజాయి పట్టివేత.. పలువురి అరెస్టు



ప్రభన్యూస్, హైదరాబాద్: హైదరాబాద్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఆదివారం గృహాల్లో గంజాయిని అమ్మకాలు జరుపుతు ఎస్టీఎఫ్ పోలీసలుకు పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే.. హయత్‌నగర్‌లోని ఒ ఇంట్లో గంజాయి ఉందనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ పోలీసులు దాడులు నిర్వహించి 5.070 కేజీల గంజాయిని పట్టుకున్నారు. పక్కా సమాచారంతో సీఐ శ్రీధర్, ఎస్సై జ్యోతి, హెడ్ కానిస్టేబల్ లేకాసింగ్ , కానిస్టేబుళ్లు వికాస్, రాంచెందర్‌లు కలిసి ఒక ఇంట్లో గంజాయి దాచి ఉంచారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించారు. గంజాయి అమ్మకాల కోసం ఇతర ప్రాంతాల నుంచి తీసుకవచ్చిన గంజాయితోపాటు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. అరెస్ట్ కాబడిన వారిలో ఆర్. తిరుపతి, ఆర్. సాయి కిరణ్, సి. గణేష్‌వీర మురళీలపై కేసు నమోదు చేశారు. గంజాయిని పట్టుకన్న సిబ్బందిని ఎస్టీఎఫ్ డీఎస్పీ తిరుపతి అభినందించారు.

**అప్పర్ దూళిపేట్‌లో..**

ఎస్టీఎఫ్ పోలీస్‌లు అప్పర్ దూళిపేట్‌లో ప్రాంతంలో బలరామ్ గల్లీలో ఇద్దరు మహిళలు గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఇద్దరు మహిళల వద్ద 1.4 కేజీలు గంజాయిని పట్టుకున్నారు. ఈ గంజాయి కేసులో శాలిని, రిషిసింగ్‌లపై కేసులు నమోదు చేశారు. గంజాయిని పట్టుకున్న సిబ్బందిని ఎస్టీఎఫ్ అధికారి అంజిరెడ్డి అభినందించారు.



# పీగ్లిపూర్‌లో ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణం

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 16 (ప్రభ న్యూస్): మండల పరిధి పీగ్లిపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం యాదవ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, ముద్దగోని రామ్మోహన్ గౌడ్, ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జడ్పీటీసీ బింగిదాస్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ కేశెట్టి వెంకటేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణంలో పాల్గొన్నారు.అంతకుముందు ఉదయం ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు యాదవ సంఘం సభ్యులు స్వామికి సమర్పించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పాల్గొని కల్యాణాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ. గౌస్‌పాషా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి లతాశ్రీ గోరీ శంకర్ చారి, మాజీ ఉపసర్పంచ్ జక్కుల ఆంజనేయులు, నాయకులు కోట రామిరెడ్డి, కోట ప్రభాకర్ రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి


## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్: యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27.06.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942510137 | ఎం.ఎస్.కుమార్ | కేరాఫ్ ఎం.వి.నాగరాజన్ | ఇంటి నెం.7 1 79 సి 1 హోటల్ అతిథి ఇన్ ఎదుట, అమీర్‌పేట్ ధరంకరం రోడ్డు, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 500 016 | 08/01/2024 | 27,703.98 |
| జూబ్లీహిల్స్ | 103942510307 | ఎం.ఎస్.కుమార్ | కేరాఫ్ ఎం.వి.నాగరాజన్ | ఇంటి నెం.7 1 79 సి 1 హోటల్ అతిథి ఇన్ ఎదుట, అమీర్‌పేట్ ధరంకరం రోడ్డు, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 500 016 | 25/01/2024 | 139,632.35 |
| జూబ్లీహిల్స్ | 103942510483 | త్రిలోక్ సి బైరీ | తండ్రి త్రిలోక్ చంద్రబైరి | ఫ్లాట్ నెం.102, అయ్యల, గ్రాండ్ అపార్ట్‌మెంట్, శ్రీనిధి హిల్ పార్కు, కాకతీయ నగర్, బాచుపల్లి, బాచుపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ-500090 | 13/02/2024 | 204,479.59 |
| జూబ్లీహిల్స్ | 103942510801 | త్రిలోక్ సి బైరీ | తండ్రి త్రిలోక్ చంద్రబైరి | ఫ్లాట్ నెం.102, అయ్యల, గ్రాండ్ అపార్ట్‌మెంట్, శ్రీనిధి హిల్ పార్కు, కాకతీయ నగర్, బాచుపల్లి, బాచుపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ-500090 | 19/03/2024 | 100,226.48 |
| జూబ్లీహిల్స్ | 103942510544 | పేరారపు పి కుమార్ | తండ్రి పేరారపు నాగేశ్వర్‌రావు | ప్లాట్ నెం.1153 రోడ్డు నెం.57 పెద్దమ్మగుడి దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500033 | 19/02/2024 | 125,494.62 |
| జూబ్లీహిల్స్ | 103942510522 | పేరారపు పి కుమార్ | తండ్రి పేరారపు నాగేశ్వర్‌రావు | ప్లాట్ నెం.1153 రోడ్డు నెం.57 పెద్దమ్మగుడి దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500033 | 17/02/2024 | 83,993.41 |

**వేలం తేది : 27-06-2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్